15.8.1997 శుక్రవారం 12 పేజీలు సంపుటి:69 సంచిక:33 విడిప్రతి రూ.2.00లు Phone: 327354 Regd. No. HNL 18

# జమీన్‌రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

**ఇల్లు అద్దెకు**

ఆఫీసులకు, హాస్టళ్లకు, కాన్వెంట్లకు – అన్ని వసతులూ కలిగిన పెద్ద ఇల్లు అద్దెకు యివ్వబడును. కోవూరులో మండలాఫీసు నుండి పాటూరు వెళ్లే రోడ్డులో గల పెద్ద ఇల్లు. సంప్రదించండి

బి. శివకుమార్‌రెడ్డి, శాంతినగర్, కోవూరు, ఫోన్: 71282

# ఓడి, గెల్చిన కోట్ల!

కలకత్తా కాంగ్రెస్ ప్లీనరీ సదస్సులోనూ కోట్ల విజయభాస్కరరెడ్డి తన ప్రతాపం ప్రదర్శించారు. దక్షిణ భారత దేశం నుంచి ఎన్నికైన ఏకైక వర్కింగ్ కమిటీ సభ్యుడిగా జాతీయస్థాయి గుర్తింపు పొందాడు.

విజయభాస్కరరెడ్డి వంటి సంకుచిత రాజకీయ వాదికి జాతీయస్థాయి గుర్తింపు లభించడం విచిత్రమైన విషయం. రెండు సార్లు ముఖ్యమంత్రిగా చేసినా, కేంద్రమంత్రిగా వ్యవహరించినా ఆయన మానసిక వైశాల్యం మాత్రం కర్నూలు ఎల్లలకి పరిమితం. అంతకుమించి ఆలోచించే జ్ఞానం ఓపిక ఆయనకు లేవు. పుట్టినప్పటి నుంచి ముఠా కక్షల మధ్య తారట్లాడి అవే ఆయన ఆలోచనల నిండా! ఆయనకు కాంగ్రెస్ సిద్ధాంతాలు తెలియవు; విధానాలు తెలియవు; పరిపాలనలో కొత్త పథకాలు ప్రవేశపెట్టడం తెలియదు; కనీసం జనాన్ని ఉత్తేజితుల్ని చేసే ప్రసంగం చేయడమూ తెలియదు. ఎప్పుడూ ఏ వేదికపై నుంచి ఒక చెప్పుకోదగిన

**కలకత్తా ప్లీనరీతో కోట్ల ఇమేజ్ మరీ పెరిగిపోయింది!**

ఉపన్యాసం చేసిన సాదృశ్యం లేదు. తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ప్రజలకుపయోగపడే ఒక మంచి పని చేసినట్లు చెప్పడానికి ఉదాహరణ లేదు. అటువంటి వ్యక్తి జాతీయ రాజకీయాలలో కీలక పాత్ర వహించగల్గడం - కాంగ్రెస్ ఏ దుర్గతిలో వుందో తెలుసుకోవడానికి నిదర్శనం. అంతే!

ప్లీనరీలో విజయభాస్కరరెడ్డి మంచి "షో" ఇచ్చారు. ఆంధ్రనుంచి ఎయిర్ కండిషన్డ్ రైల్వే కోచ్‌లో కలకత్తాకు తరలించిన ఏఐసిసి సభ్యులందరినీ ఒక ఫైవ్‌స్టార్ హోటల్‌లో కూలేసి, విందు ఇచ్చి, జితేంద్ర ప్రసాద్‌ను పిలిపించి తన బలం చూపించారు. దానితో సిడబ్ల్యుసికి తమ ప్యానల్ అభ్యర్థిగా ఆయన పేరు ప్రకటించారు సీతారాంకేసరి. పోటీలో వుండిన నేదురుమల్లి జనార్ధనరెడ్డి చేత విత్‌డ్రా చేయించారు. ఫలితం - దక్షిణ భారతం నుంచి సీతారాం కేసరికి ఏకైక అభ్యర్థిగా విజయభాస్కరరెడ్డి మిగిలాడు. హనుమంతరావు పోటీలో వున్నప్పటికి ఆయన నామమాత్రుడే!

కొరవ 12 పేజీలో

# మోహన్‌బాబు కూడా నీతి పాఠాలు వల్లెవేస్తే అవినీతి పరులెవరింక?

చంద్రబాబు చెలికాడు, వ్యాపార భాగస్వామి, రాజ్యసభ సభ్యుడు, సినీనటుడు మోహన్‌బాబు తిరుగుబాటు జెండా ఎగురవేశాడు. పార్టీకి రాజీనామా చేయకుండానే పార్టీని, ప్రభుత్వాన్ని ఎండగట్టేందుకు ఉద్యమం ప్రారంభిస్తున్నట్లు ప్రకటించాడు. మోహన్‌బాబు ఇటువంటి ప్రయత్నం ఏదో ఒకటి చేస్తాడన్న అభిప్రాయం చాలా కాలం నుంచి విన్పడుతూనే వుంది. తిరుపతిలో ఒక ఇళ్ల స్థలం లావాదేవీలో శంకరరెడ్డి అనే స్థానిక తెలుగునేతకు, మోహన్‌బాబుకు పేచీ వచ్చినప్పటి నుంచి, ఆయనకు పార్టీతో గల సంబంధాలు తెగిపోయాయి. తన దగ్గర 8 లక్షలు తీసుకొని మోసం చేసిన వాడ్ని వాలుగు తగిలిస్తే - దాన్ని పెద్ద తప్పుగా చిత్రించారన్న బాధ మోహన్‌బాబులో ఏర్పడింది. అప్పుడే పార్టీకి గుడ్‌బై చెప్పేయాలన్న

**దొంగే వచ్చి దొంగా దొంగా అని అరిచినట్లు వుందీ ప్రయత్నం!**

ఆలోచనకు వచ్చారాయన. కాని మిత్రుల సలహాతో నిగ్రహం చూపాడు. ఇప్పుడు బయటపడి పోయాడు.

కొరవ 7 పేజీలో

Celebrating 50 Years of Independence

**TITAN SHOW ROOM**

KAPU STREET, NELLORE.

We are Moving to

**THE WORLD OF TITAN**

Opp. Komala Vilas, Trunk Road, NELLORE.

On

21-8-1997, Thursday,

at 9-45 A.M.

Big
Bold
Beautiful



TANISHQ

Precious jewellery by TITAN





ఇంగ్లాండులోని మాంచెస్టర్ నగరంలో జరిగిన యూరోపియన్ తెలుగు అసోసియేషన్ సమావేశంలో నెల్లూరీయుడు జీవికె. ఇందిరాదత్, కెప్టన్ ఎస్‌ఎం రెడ్డి, దత్తు, శారద, కేంద్రమంత్రి ఎర్రం నాయుడు, నెల్లూరు ఆడపడచు సుచరితా రెడ్డి, మాంచెస్టర్ మేయర్ దంపతులు.

# ఆంధ్రా కంపెనీలు 600 కోట్లు దోచుకున్నాయి !

## షేర్‌కాలం

డాక్టర్ ఎ. దుర్గాప్రసాద్

ఆంధ్ర నుంచి పబ్లిక్ ఇష్యూలు విడుదల చేసిన వందకు పైబడిన కంపెనీలను హైదరాబాదు స్టాక్ ఎక్ఛేంజిలో లిస్టింగ్ నుంచి తొలగించారు. ఇంక వీరి షేర్లు అమ్మడానికి, కొనడానికి పనికి రావు. వీధిలో వేరుసెనగ పప్పు పొట్లాలు కట్టి అమ్మేవాడికి కిలోల లెక్కన ఇచ్చి వేయవచ్చు. ఈ పరిస్థితికి కారణం - 1996-97 మార్చి అంతం ఆర్థిక ఫలితాలు ప్రకటించక పోవడం. చట్టం ప్రకారం లిస్ట్ అయిన ప్రతి కంపెనీ నిర్ణీత సమయంలో తమ ఆర్థిక ఫలితాలు ప్రకటించాలి. కాని స్టాక్ ఎక్ఛేంజి నుంచి ఎన్ని నోటీసు లందినా వీరు లక్ష్య పెట్టలేదు!

ఇటువంటి దగాకోరు తనానికి పాల్పడిన వాటిలో నాట్కో ఫార్మా, ఎస్‌బిఎల్, సంఘి పాలియస్టర్ వంటి ప్రసిద్ధ కంపెనీలు వుండడం విచిత్రం. నాట్కో ఫార్మా అంటే – కృష్ణాపట్నం ఓడరేవు నిర్మాణానికి కాంట్రాక్టు పొందిన కంపెనీ, వీళ్లది మొదటి నుంచి మోసపూరిత వ్యవహారమే. ముందు నాట్కో లాబ్ అనే కంపెనీ ప్రమోట్ చేశారు. షేర్ ధరను రూ.120ల వరకు తీసుకవెళ్లి ఇన్వెష్టర్లకు ఆశ పెట్టారు. ఆ తర్వాత అదే షేర్ ధరను పది రూపాయలకు దిగజార్చారు. కొంత కాలం గడిపి, అసలు నాట్కో లాబ్ కంపెనీనే లేకుండా చేసేసి, నాట్కో ఫార్మాతో కలిపేశారు. ఇప్పుడీ కంపెనీకి కూడా ఫలితాలు ప్రకటించడం లేదు. ఇటువంటి వారి చేతుల్లో కృష్ణాపట్నం ఓడరేవు వంటి ప్రాధాన్యత కల్గిన ప్రాజెక్ట్ చిక్కుబడింది. దాని గతి ఏమిటో పరమాత్ముడి కెరుక.

సంఘి పాలియస్టర్ చాలా పెద్ద కంపెనీ. వార్త దినపత్రిక వీరిదే. కాని ఫలితాల విషయంలో చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వీరికి చట్టం అంటే భయం లేదు.

ఎస్‌బిఎల్ ఫార్మా ఒకప్పుడు బ్లూచిప్ కంపెనీ. వీరి మందులకు మార్కెట్‌లో మంచి గిరాకీ వుంది. కోట్లలో టర్నోవర్ చేస్తున్నారు. కాని ఎందువల్లనో తమ ఉత్పత్తులలో అతి ముఖ్యమైన వాటినన్నింటినీ రెడ్డి లాబరేటరీస్‌కు విక్రయం చేశారు. క్యామ్–కిడ్, రిఫ్లెక్స్ ఫోర్ట్ వంటి మందుల ఫార్ములా అమ్మకంలో డబ్బు చేసుకొన్నారు. ఆరడే అనే మందు ఒక్కటి మాత్రం వీరిప్పుడు వుత్పత్తి చేస్తున్నారు.

మోసానికి ప్రతీకల వంటివి – అక్వా కల్చర్, గ్రానైట్ కంపెనీలు. ర్యాంక్ అక్వా, అదిఫెరస్ అక్వా, ఆదిత్య అక్వా, ప్రీమియర్ అక్వా, ఇండో అక్వాటిక్స్, తునా ఫిషరీస్, బెలైనర్స్, టెక్నోమిన్, బొమ్మిడాల, శరత్ వంటి అక్వా కంపెనీలన్నీ దివాలా తీశాయి. వీటిలో చాలా మంది కనీసం లిస్టింగ్ ఫీజు కూడా కట్టడం లేదు. ర్యాంక్ అక్వా అయితే గత రెండేళ్ల నుంచి రొయ్యల రైతులకు డబ్బు చెల్లించడం లేదు. వారి ఆఫీసులకు తిరిగి తిరిగి చెప్పులరిగి పోతున్నాయి. ఈస్ట్ ఇండియా, గోపికృష్ణ, లక్ష్మి వంటి గ్రానైట్ కంపెనీలు షేర్లు అమ్మి ఆ తర్వాత అదృశ్యమై పోయాయి. ఆదిత్య గ్రూప్ అనే కంపెనీ 1992-94 మధ్య ప్రతి రెండు మూడు నెలలకు ఒక పబ్లిక్ ఇష్యూ విడుదల చేశారు. ఆదిత్య అక్వా, ఆదిత్య అల్కలాయిడ్స్, ఆదిత్య ఎక్స్‌ఫోర్ట్స్ వంటి కంపెనీలు చాలా తెరిచారు. వీటిలో ఒక్కటి కూడా నడవడం లేదు.

ఇట్లా మోసం చేసిన కంపెనీలు ప్రజల నుంచి దాదాపు 600 కోట్ల రూపాయల వరకు దోచుకొని వుంటాయని అంచనా. వీరిలో చాలా

కొరవ 12 పేజీలో

# నెల్లూరు ఆడపడచుకు అరుదైన సత్కారం!

నెల్లూరు నీళ్లలోనే ఏదో మహాత్మ్యం వుంది. ఈ గడ్డమీద పుట్టి పెరిగిన వారు ఏ దేశమేగినా, ఎందుకాలిడినా, ఏ రంగంలో ప్రవేశించినా అందరికీ తలమానికంగా ఎదగడం ఆనవాయితీగా జరిగిపోతుంటుంది. పరిశ్రమలు, రాజకీయాలు, వ్యాపారాలు, చదువుల వంటి వాటిలో మనవాళ్లు ఎక్కడెక్కడో ఎంతెంతో ఉన్నతి సాధిస్తుంటారు. ఇప్పుడు సాంఘిక కార్యక్రమాలలోనూ ఆ ఘనతను సాధించింది - ఒక నెల్లూరు ఆడపడుచు.

ఇంగ్లండ్‌లోని మాంచెస్టర్‌లో స్థిరపడిన శ్రీమతి కె. సుచరితారెడ్డి ఇంగ్లండ్, జర్మనీ, ఫ్రాన్స్, నార్వే, నెదర్లాండ్స్, స్విడ్జర్లాండ్ వంటి ఐరోపా దేశాలలోని తెలుగు వారందరినీ ఒక్క వేదికపైకి తెచ్చి ఐరోపా తెలుగు సంఘం స్థాపించి, దానికితానే అధ్యక్షురాలిగా ఎంపిక కాగలిగారు. ఇది సాధారణ విజయం కాదు. అమెరికాలో వున్నా, అంటార్కిటికాలో వున్నా ఆంధ్రులు, ఆంధ్రులే; ఐక్యత అన్నది వారిలో అరుదైన వస్తువు. కులం విభజన సర్వసాధారణం; అసూయ అతి సామాన్యం. ఆ అవలక్షణాలన్నిటినీ పరిత్యజింపచేసి, అందర్నీ ఒక్కతాటి మీదకు తేవడానికి ఆమె చాలా కష్టపడి వుండాలి. నెల్లూరు ఆడపడుచు అయినందువల్లనే ఆమెకా నాయకత్వ పటిమ అలవడిందనడం అతిశయోక్తి కాదు.

సుచరితారెడ్డిలోని ఈ అపురూప వ్యక్తిత్వ వైశిష్ట్యం గుర్తించి, ఇంగ్లండ్ రాణి అమెకొక సత్కారం చేశారు; క్వీన్ ఎలిజబెత్ బకింగ్‌హోం ప్యాలెస్‌లో జరిగే గార్డన్ పార్టీకి ఆమెను ఆహ్వానించి, గౌరవించారు. ఆ తర్వాత ఇంగ్లండ్ చక్రవర్తి ప్రిన్స్‌చార్లెస్ సుచరితారెడ్డి సాంఘిక సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా ఆమెను సెయింట్‌జేమ్స్ ప్యాలెస్‌కి పిల్చి, సత్కరించారు. ఇవి రెండూ చాలా

### ఏ దేశమేగినా...

చాలా అరుదైన సత్కారాలు. వాటిని అందుకున్న సుచరితారెడ్డిని జమీన్‌రైతు మనసారా అభినందిస్తుంది.

ఇటీవల ఆమె తమ సంఘం రెండవ మహాసభ మాంచెస్టర్ నగరంలో చాలా ఆడంబరంగా జరిపించారు. ఈ సభలో ఆమెతోపాటు మరిద్దరు నెల్లూరీయులు పాల్గొనడం విశేషం. అందులో ప్రథములు - మన జీవికె. పారిశ్రామికంగా అత్యంత అభివృద్ధి సాధించిన ఆంధ్రుడిగా ఆయన్ను ఈ సదస్సు వేదికపైకి పిల్చారు. రెండవ వ్యక్తి - శ్రీ గుజ్జల రవీంద్రరెడ్డి. ఆయన గుజ్జల ఎలమందారెడ్డి కుమారుడు. వూరుకాని వూరుకు బ్రతుకు తెరువు

కొరవ 11 పేజీలో

వాహన యజమానులకు శుభవార్త
అంతర్జాతీయ ప్రాముఖ్యం పొందిన కంప్యూటర్ పరికరాలు ఇప్పుడు నెల్లూరులో లభిస్తున్నాయి.
నెల్లూరులోనే ప్రప్రథమంగా ఈ అవకాశం కల్పిస్తోంది మారుతి మోటార్స్.
నెల్లూరులో ప్రప్రథమం



Unipro 1000
4 Wheel PC Aligner
Balco USA వారి సాంకేతిక పరిజ్ఞానంతో కంప్యూటర్ ద్వారా వీల్ అలైన్‌మెంట్ మరియు వీల్ బ్యాలెన్సింగ్‌ను సమర్థవంతంగా పరిక్షించి మీవాహన టైర్ల అరుగుదల నుంచి రక్షించే పరికరం.

☆ మారుతి ☆ అంబాసిడర్
☆ సీలో ☆ ఫోర్డ్ ఎస్కార్ట్
☆ టాటాసుమోలకు
వీల్ అలైన్‌మెంట్స్ మరియు వీల్ బ్యాలెన్సింగ్‌లకు సంప్రదించండి.

Balco A 940
Wheel Balancer
for Cons/Levs
ఆధునిక పరిజ్ఞానంతో వీల్ బ్యాలెన్సింగ్‌ను పరీక్షించి పూర్తిగా సక్రమమైన రీతిలో సరిచేయు పరికరం



MARUTI MOTORS
MARUTI AUTHORISED SERVICE STATION
16/1051, Pogathota, Nellore -1.
Ph: (O) 328522 (R) 322075

# దరాతో పేరు గొప్ప- గలీజుతో వూరు చెత్తదిబ్బ!

జిల్లాలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం అనుమసముద్రం పేట. కాని ఏమి లాభం; అంత పెద్ద దర్గా వుండీ ఆ వూరు అధ్వాన్న స్థితి మారడం లేదు; వేల సంఖ్యలో భక్తులు వచ్చే గ్రామంలో సౌకర్యాలను వ్రేళ్ల మీద లెక్క పెట్టవచ్చు. హజరత్ ఖాజా నాయబ్ రసూల్ దర్గాకు బయటి ప్రాంతాల నుంచి భక్తులు వచ్చేందుకు సరైన బస్సు సౌకర్యం లేదు. నెల్లూరు, కావలి, ఆత్మకూరు డిపోల నుంచి నామమాత్రంగా ఒకటి రెండు బస్సులు నడుపుతున్నారు. అవి కూడా ఇష్టం వచ్చిన రోజు మాత్రమే వస్తాయి. హసనాపురం, చిరమన మీదుగా అనుమసముద్రంపేటకు రోడ్డుపై ప్రయాణించడం సాహసమనాలి. గుంటలు మిట్టలతో నిండిన ఆ రోడ్డుపై ఏ వాహనంలో వెళ్లినా ఒళ్లు హూనం కావడం ఖాయం. రోడ్లు, భవనాల శాఖ ఈ రోడ్డును ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదు. అనుమసముద్రంపేటలో బస్సు దిగగానే అపరిశుభ్రత కళ్లకు కట్టినట్లు కనిపిస్తుంది. విశాలమైన బస్టాండు ఉన్నా అది చెత్తాచెదారంతో నిండి ఉంటుంది. డ్రైనేజిలను పట్టించుకోక పోవడం వల్ల అవి పొంగి

### అనుమ సముద్రం పేట అధ్వాన్న స్థితి

పొర్లుతుంటాయి. గ్రామసర్పంచ్ ఉదాసీన వైఖరికి సాక్ష్యంగా ఆయన ఇంటి ముందు కూడా ముక్కుపుటాలదిరే కంపుతో మురికినీరు నిలబడి వుంటుంది. దర్గా ఆదాయం లక్షల్లో ఉన్నా అభివృద్ధి మాత్రం ఎక్కడవేసిన గొంగలి అక్కడే అన్న చందాన వుంది. వందల ఏళ్ల చరిత్రగల దర్గాలోని కోనేరు అధ్వాన్న స్థితిలో వుంది. ప్రతి రోజూ నీళ్లు పట్టి వదిలే ఏర్పాటు చేస్తే అది కళకళలాడు తుంటుంది. కాని దీని గూర్చి పట్టించుకొనే నాథుడే లేడు. కమిటీ కట్టించిన వసతి గృహాలను రోజుల తరబడి కొందరు ఆక్రమించుకొని ఉంటున్నారు. దీనివల్ల ప్రతిదినం వెళ్లే యాత్రికులకు రూములు దొరకడం లేదు. భక్తులు త్రాగేందుకు నీళ్లు దొరకవు.దర్గాలో పనిచేసే ముజావర్లకు 'ఫాతేహా' చేసే ఓపిక కూడాలేదు. కాని ప్రతినిత్యం వందలాది మంది భక్తులు వచ్చి 'ఖాజానాయబ్ రసూల్' సమాధి చూడగలిగామన్న సంతృప్తితో తిరిగి వెళ్తుంటారు. ప్రస్తుతం దర్గా వ్యవహారాలను జిల్లా సబార్డినేట్ జడ్జి పర్యవేక్షిస్తున్నారు. భక్తుల సమస్యలు ఎప్పుడూ ఆయన కళ్లెదుట పడలేదా!



పొదలకూరు విఘ్నేశ్వర మహిళా మండలి నిర్వహించిన ఉచిత నేత్ర చికిత్సా శిబిరంలో దొబ్బలు పంచుతున్న మండలి అధ్యక్షురాలు వి. పద్మావతమ్మ, సభ్యులు

# కాంగ్రెస్‌తో పేచీ పెట్టుకోలేదని ఎమ్డీఓకు బదలీ శిక్ష వేశారు!

జిల్లాలోని చాలా మండల పరిషత్ కార్యాలయాల్లో రెగ్యులర్ అభివృద్ధి అధికారులు లేరు. ఇన్‌ఛార్జీల నేతృత్వంలోనే నడిచిపోతున్నాయి. వెంకటగిరి మండల అభివృద్ధి అధికారిగా వ్యవహరిస్తున్న వ్యవసాయ శాఖాధికారి టి. శ్రీనివాసరావు తనకది అదనపు బాధ్యత అయినా తన విధులను సక్రమంగా నిర్వహిస్తారని పేరు. కాంగ్రెస్ పార్టీకి చెందిన మండలాధ్యక్షుడు కడప బ్రహ్మయ్యతో పేచీ లేకుండా సర్దుక పోతుంటా రాయన. అదే ఆయన తప్పు అయ్యింది ఇప్పుడు; దానితో కక్షగట్టిన తెలుగు తమ్ముళ్లు పట్టుబట్టి బదిలీ చేయించారు. నాయుడుపేట మండల అభివృద్ధి అధికారిని ఇక్కడ ఇన్‌ఛార్జిగా నియమించారు. శ్రీనివాసరావు కృషివల్ల మండలం జన్మభూమి కార్యక్రమాల అమలులో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది. రెండుసార్లు ఉత్తమ ఎమ్డీఓగా కలెక్టర్ ప్రశంసా పత్రాన్ని పొందిన అధికారిని కాంగ్రెస్ మండలాధ్యక్షుడితో పేచీ

## జిల్లావార్తలు

పెట్టుకోకుండడం లేదనే ఏకైక కోపంతో బదిలీ చేయించడం అన్యాయం.

### సమస్యలసిరి - ఉదయగిరి

దీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకోని సమస్యలతో ఉదయగిరి వాసులు సతమతమై పోతున్నారు. జిల్లాలో వెనుకబడిన ఈమెట్ట ప్రాంతాన్ని ఎవరూ పట్టించుకోక పోవడం వల్ల ఇక్కడి ప్రజలు వలసవెళ్లి జీవించాల్సిన దుస్థితి దాపురించింది. వ్యవసాయాన్ని నమ్ముకొని ఉన్న కొద్ది మందిపై కూడా గత ఏడాది ప్రకృతి కన్నెర్ర చేసింది. భారీ వర్షాలు, వరదలకు చెరువులు తెగి పొలాల్లో ఇసుకమేట వేసింది. దెబ్బతిన్న భూములకు నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పిన అధికారులు తిరిగి పట్టించుకోలేదు. నాయకులైతే ఎన్నికల సమయంలో వ్యవసాయ బావులు, విద్యుత్ మోటార్లు ఏర్పాటు చేసుకొనేందుకు రుణాలు మంజూరు చేయిస్తామని చెప్పి ఓట్లు గుంజుకున్నారు. నియోజకవర్గంలో అనేక సాగునీటి పథకాల రూపకల్పన కాగితాలకే పరిమితమయ్యింది. మండలానికో విద్యుత్ ఉపకేంద్రం మాత్రం అలంకార ప్రాయంగా

కొరవ 8 పేజీలో

## సణుగుడు

### * స్వర్ణోత్సవ భారతంలో ఏమున్నది సంతోష పడడానికి?

స్వరాజ్య వివాదం నిజమయ్యే రోజు కనుచూపుమేరలో కన్పిస్తున్న సమయం; గాంధీ మహాత్ముడు బీహారుకు వెళ్తున్నాడు. రైలులో, మూడవ తరగతి పెట్టెలో ఆయన ప్రయాణం. సగం దారిలో జడివాన. మహాత్ముడి సందర్శన భాగ్యం కోసమా అన్నట్లు పెట్టెపై పడిన ప్రతివాన చినుకూ లోపలకు రాలుతున్నది; పెట్టెలోపలంతా చిత్తడి. హరిజన పత్రిక కోసం గాంధీ తాత తీరిక చూసుకొని, రైలు కుదుపులకు ఓర్చుకొని వ్రాసిన వ్యాసం వ్రాతపతి తడిచి పోయింది. ప్రక్క స్టేషన్‌లో రైలాగగానే ఈ సంగతి తెలిసి గార్డు పరుగెత్తుకొంటూ వచ్చి, జరిగిన దానికి క్షమాపణ చెప్పి, వేరే పెట్టెలోకి మారమని, మహాత్ముడ్ని వేడుకొన్నాడు.

మహాత్ముడు: అప్పుడీ పెట్టెను ఏమి చేస్తారు?

గార్డు: ఇతర ప్రయాణీకులను ఇందులో ఎక్కిస్తాం సార్!

మహాత్ముడు: ఇతరులకు పనికివచ్చే పెట్టెనాకు మాత్రం ఎందుకు సరిపోదు; వారి కంటె నేనేమి ఎక్కువకాను; నేనిక్కడ నుంచి మారను.

ఆ చిత్తడిలోనే, ఆ తడితడి చినుకుల మధ్యనే పాట్నా వరకు ప్రయాణించారు బాపూజీ.

***

ఈ యాభైఏళ్లలో ఎంత మార్పు? ఎంత తేడా? నాగలోకానికి, నక్కకి వున్నంత అంతరం! స్వర్ణజయంతి జరుపుకొంటున్న స్వతంత్ర భారతిలో స్వాతంత్ర్య కాలం నాటి స్ఫూర్తి లేశమాత్రం కూడా లేకుండా నశించిపోవడం ఎంతటి విచిత్రం? తనువెల్లా దేశభక్తి నింపుకొని, అది మినహా సర్వం మరచి, సర్వస్వం త్యాగం చేసి బ్రిటీషు దొరల గుండెలలో నిద్రించి, ఆసేతుహిమాచల పర్యంతం అఖిల భారతావని

#### డోలేంద్ర

ఒక్కత్రాటిపై నడిచి స్వాతంత్ర్యం సిద్ధింపజేసిన భారతజాతి ఇప్పుడే స్థితిలో వుంది?

పైన ఉదహరించిన స్వల్ప సంఘటనలోనే ఈ మార్పును విశదంగా తిలకించ వచ్చు మనం. మూడవ తరగతి రైలు పెట్టెలో, సాధారణ ప్రయాణీకుడివలె, నీళ్లు ఉరుపులో నానుతూ రెండు రాత్రులు, రెండు పగళ్లు ప్రయాణించాడు గాంధీ మహాత్ముడు. ఆనాటికయినా ఈ జాతికి దైవ సమానుడు. దేశాధికారం ఆయన పాదాల చెంత సాగిలపడి తనను స్వీకరించమని ప్రాధేయపడుతూ వుంది. ఆయన

కొరవ 7 పేజీలో



## సంస్మరణ

మా అభివృద్ధికి కారకులు, మా తండ్రి

## గున్నంరెడ్డి సుందర రామిరెడ్డిగారు

పరమపదించి 17.8.97 తేదికి ఎనిమిది సంవత్సరాలు పూర్తయినవి. అష్టమ వర్థంతి సందర్భంగా వారికి శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

**డాక్టర్ జి. కొండారెడ్డి,** డెంటల్ సర్జన్, నెల్లూరు

**జి. రఘురామిరెడ్డి**

## షేర్‌లోకం

2 వ పేజీ తరువాయి

మంది ప్రమోటర్లు వ్యక్తిగతంగా మంచి స్థాయిలో వున్నారు. రేసు గుర్రాల వంటివి కొని విలాసాలను భవిస్తున్నారు. కాని వారిని నమ్మిన ప్రజలు మాత్రం సర్వం నష్టపోయారు. వారికి మిగిలింది చిత్తు కాగితాలతో సమానమైన షేర్ సర్టిఫికెట్లు మాత్రమే.

### మళ్ళీ ధరల పతనం

షేర్ ధరలు మరొకసారి పతనమైనాయి. బొంబాయి స్టాక్ ఎక్ఛేంజిలో బదలా విధానం అమలుపై నిర్ణయం వాయిదా కారణంగా ఈ పతనం సంభవించింది. బదలా విధానంపై 11 తేది సెబి ఒక నిర్ణయం తీసుకొంటుందన్న అంచనాతో అందరు ఇన్వెస్టర్లు మార్కెట్‌లో కొనుగోళ్లు జరిపారు. కాని ఆ సమావేశంలో సెబి తన నిర్ణయాన్ని సెప్టెంబర్ 5 తేదికి వాయిదా వేసింది. ఫలితంగా ఇండెక్స్ 75 పాయింట్లు పడిపోయింది. సెల్యులార్ ఫోన్ల మహిమ వల్ల సమావేశం జరుగుతున్నప్పుడే సమాచారం బయటకు పొక్కి మార్కెట్ నష్టపోయింది. ఈ సమావేశం సెలవు రోజులలో జరిపి వుంటే దాని ప్రభావం ధరలపై పడేది కాదు. ఆ ఒక్కరోజులో వంద కోట్ల నష్టం జరిగింది.

### సవరణ

1997 ఆగస్టు 8 తేది జమీన్‌రైతు 11 పేజీలో 3rd Addl. Dist. Munsiff, Nellore కోర్టు ప్రకటనలో O.S.No.854/97 బదులు O.S. No. 854/96 అని సవరించు కోవాలని మనవి.

**డి. హనుమంతరావు**
అడ్వకేటు

### ప్రియ సిమెంట్ ధర పెరుగుతూంది!

నెల్లూరీయులకు చెందిన ప్రియ సిమెంట్ ధర త్వరలో పెరగబోతూందని నాలుగైదు వారాల క్రితం వూహించాం. అప్పుడది నిజమైంది. రూ.17 నుంచి రూ.22లకు పెరిగింది. ఇంకొక వారంలో కంపెనీ నాన్ డెలివరీ పీరియడ్ వస్తుంది; అప్పటికి షేర్ ధర రూ.30లకు పెరగ వచ్చని అంచనా. ఈ షేర్ ఇప్పుడు కొనుగోలు చేసేవారికి మంచి లాభం.

### బాలాజీ హోటల్స్ అమ్మడం మంచిది

బాలాజీ హోటల్స్ షేర్ ధర రూ.30 నుంచి రూ.40లకు చేరుకొన్నది. ఇంకొక 15 రోజులలో నాన్ డెలివరీ పీరియడ్ వస్తుంది. అప్పటికి 50 రూపాయలకు పెంచి విపరీతంగా అమ్మే ప్రయత్నం జరుగుతూంది. దీన్ని రూ.30-35ల కొన్నవారు సెప్టెంబర్ మొదటి వారంలో అమ్ము కోవడం మంచిది.

### రిలయన్స్ క్యాపిటల్

రిలయన్స్ పేర్లు కల్గిన వారు సుమారు రూ.100ల ధరలో అమ్ముకోవడం మంచిది. ఇప్పుడు దీని ధర రూ. 93 వుంది. గత రెండేళ్లలో సగటు ధర రూ.50 నుంచి 60 మాత్రమే. అందువల్ల వందలో అమ్మడం లాభం.

## కోట్ల

1వ పేజీ తరువాయి

ఇంత చేసి, విజయభాస్కరరెడ్డి విజయం సులభం కాలేదు. తొమ్మిదవ రౌండు లెక్కింపు పూర్తయ్యే సరికి రాజేష్‌పైలట్ కంటె 9 ఓట్లు తక్కువగా వచ్చాయాయనకు. ఇక ఓటమి ఖాయమని భావించి, కేసరిపై అలిగి నేరుగా ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లి పోయారు - హైదరాబాద్‌కు వచ్చేయడానికి. ఆ దశలో కేసరి జోక్యం చేసుకొని, ఆయన్ను వెనక్కి పిలిపించి, 10 రౌండు లెక్కింపులో ఓట్లు తారుమారు చేసి విజయభాస్కరరెడ్డి గెల్చినట్లు ప్రకటింపజేశారు. ఇది పక్కా మోసం అని అందరికీ తెలుసు. కాని ఎవరూ మాట్లాడలేదు. రాజేష్ పైలట్ కూడా పెద్దగా పట్టుపట్టలేదు.

కోట్ల గెలుపుకు ఆయన శత్రువులే కారకులు కావడం విచిత్రం. డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి, రాజేష్ పైలట్‌కు ఎన్నికల ఏజంట్‌గా పనిచేశారు. కోట్లను ఓడించడానికి శతథా ప్రయత్నించారు. చివరికి వచ్చేసరికి ఏమైందో - తన ఓటును బహిరంగంగా చూపించి మరీ విజయభాస్కరరెడ్డికే వేశారాయన. ఆంధ్ర నుంచి దొంగ ఓట్లు వేసిన ఇద్దరు ఎఐసిసి సభ్యులూ కోట్లకే గుద్దారు; కోట్లకు విరోధి అయిన వెంకటస్వామి ఓటింగ్‌కు రాలేదు. ఈ నాలుగు ఓట్లు తగ్గివుంటే కోట్ల ఓడి, ఇంటికి తిరిగి వచ్చివుండే వాడు. ఆయన ప్రతాపం అక్కడితో ఆగిపోయి వుండేది. కాని ఇప్పుడాయన ఇమేజ్ విపరీతంగా పెరిగిపోయింది. రాష్ట్ర కాంగ్రెస్‌లో బలమైన శక్తిగా ఎదిగి పోయాడు. రేపటి పార్లమెంట్ ఎన్నికలపై దీని ప్రభావం తప్పకుండా వుంటుంది. అభ్యర్థుల ఎంపికలో ఆయన తన ప్రత్యర్థులను చావుదెబ్బ తీసే అవకాశం వుంది. దాన్ని నిగ్రహించడం కష్టమే!

***

**జమీన్‌రైతు**

| | |
|---|---|
| సంవత్సర చందా | రూ. 100/- |
| ఆరు నెలలకు | రూ. 50/- |
| విడిప్రతి | రూ. 2/- |

## బహుపరాక్! స్వర్ణోత్సవ భారతీ!

— శారదాకుమార్

నా దేశం, నా ప్రియ మాతృభూమి
నలభై ఏడు ఆగస్టు పదిహేనున స్వతంత్రమైంది, నిజమే
దేశంలో ప్రజలింకా విముక్తి కోసం రోదిస్తూనే వున్నారు.
దేశాన్ని చెరబట్టినవాళ్లు తోక ముడిచి పారిపోయారు,
దేశ ప్రజల్ని పీడిస్తున్న వాళ్ళింకా పురివిప్పి నర్తిస్తూనే వున్నారు
ఈ దేశ మహాప్రజల సౌప్తిక పర్వం అసమాప్తంగానే వున్నది
నిద్రపుచ్చి దోచుకునే క్షుద్రనేతలు వీళ్ళను మేలుకోనివ్వరు
చదువుకున్న సగటు మనిషి జేబులు తవిడి సరిపెట్టుకుంటున్నారు
ఎదురింటి చావు నా యింటి పండుగకు అర్థం కాదంటున్నారు వారు
నీవైనా ఇటు తేరిపార జూడవా ఓసారి, సోదరా,
నా ఆర్తి, అన్నా, యిది! నిజమే, నీకైనా గొప్ప అక్కరే, చూడు
నేటి నేర్పరి 'నేత' గాళ్ళు నీకై అల్లిన వలనన్నా చూడు
వీళ్ళ కేసు పరిక్షించు, ముదిరి ముదిరి కుళ్ళిగవులు కొడ్తున్నది
అర్జంటుగా నీవు సర్జరీ చెయ్యాల్సిందే యీతగాళ్ళకు
ఈ కేసును రాజకీయ సిద్ధాంత ధర్మానువ్రతి పాల్గేయకు
అదను పదనుల విచికిత్సను వీడి నీ విప్పుడే చికిత్స చెయ్యాలి
త్రాచు కాటు, కుక్క కాటు కేసుల వంటిది కాదు 'నేత' కాటు కేసు
సకల విష సమ్మిశ్రిత మహావిషాగ్నికి ఏ చికిత్స చేస్తావో, మరి!
స్వతంత్ర భారత చరిత్రలో వెనుక పేజీలను వెదకి చూడు!
"నా కంట్లో నీ వేలూ, నీ నోట్లో నా వేలూ పెట్టుకుందాం
నేతగారూ 'అన్న ఓటు రాజకీయ' సంధిపత్రాన్ని ఖూడిద చెయ్యి
మొదట!
అప్పుడు గాని 'సైత్తూ వి(పనూ లేని' మెడికోగా క్యాలిపై రావు నీవు
ఓటు కోసం చాచిన ఆ చేతి నాడిలోని విషాగ్నిని నీవు పసిగడ్తావు
వాడి రక్తం చూడాలని నీ కనిపిస్తే అదీ వైద్య ధర్మమే. గుర్తించు
నీ జుట్టు ఇన్నేళ్లుగా ఎవడి పిడికిట్లో వుందో -
వాడై ఓటు కోసం నీ గడపట్లోకి వచ్చినప్పుడే వాడి రోగం కుదుర్చు
ఈ స్వర్ణోత్సవ సంరంభంలో నీ మాటే నీవు మరవకు!
అన్నా, నీ తూటాకే నీ గుండెను బలి చెయ్యకు, బహు పరాక్!

కృతజ్ఞతాసుమాలు



VIMAL®

ఓన్లీ విమల్

మిల్స్ షోరూం

గాంధీబొమ్మ సెంటర్, ట్రంకురోడ్డు, నెల్లూరు. ఫోన్: 320257

మా ఆహ్వానాన్ని మన్నించి మా షోరూం ప్రారంభోత్సవానికి విచ్చేసిన అతిథులకు, ఆహ్వానితులకు, స్నేహితులకు, సింహపురి ప్రజలకు, అందరికీ మా కృతజ్ఞతా సుమాంజలులు.

మీ

లయన్ ఐ. ఉదయభాస్కర రావు, M.Sc.,

లయన్ పి. ఆంజనేయులు

భారత స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల సందర్భంగా విమల్ మిల్లువారి అపూర్వకానుక 10% డిస్కౌంట్ — కొద్దిరోజులు మాత్రమే

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press, Offset Printing at Aruna Graphics, Nellore.